క్లుప్తంగా

ఓటరు జాబితా రూపొందించాలి



బాన్సువాడ రూరల్ : బీఎల్‌వోలు క్షేత్రస్థాయిలో పర్యటించి ఇంటింటి సర్వేద్వారా ఓటరు జాబితాను రూపొందించాలని బాన్సువాడ ఆర్డీవో రమేష్‌రాథోడ్ సూచించారు. గురువారం ఆయన బాన్సువాడ మండలంలోని బోర్లం గ్రామంలో పర్యటించి ఇంటింటి ఓటరు సర్వేను పరిశీలించి పలు సూచనలు చేశారు. తహసీల్దార్ వరప్రసాద్, పంచాయతీ కార్యదర్శి సాయికుమార్, కారోబారి భాస్కర్ ఉన్నారు.

లింగంపేటలో..

లింగంపేట(ఎల్లారెడ్డి) : మండలంలోని అయిలాపూర్‌లో గురువారం ఓటరు నమోదు సర్వే చేపట్టినట్లు ఎంపీవో మలహరి తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలో కొత్త ఓటరు నమోదు తదితర కార్యక్రమాలు నిర్వహిస్తున్నామ న్నారు. విఠల్, రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన



నిజాంసాగర్(జుక్కల్) : జుక్కల్ మండల కేంద్రంలోని కస్తూర్బా బాలికల విద్యాలయంలో గురువారం జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సైబర్ నేరాలు, షీటీం సేవలపై బాలికలకు అవగాహన కల్పించారు. స్మార్ట్ ఫోన్లకు వచ్చే ఎస్ఎంఎస్‌లు, అపరిచిత వ్యక్తుల ఫోన్ కాల్స్‌కు ఆధార్, బ్యాంక్ ఖాతాల నంబర్లను చెప్ప వద్దన్నారు. జుక్కల్ ఏఎస్సై లింగురావు, కస్తూర్బా ప్రిన్సిపాల్ అశ్విని తదితరులు ఉన్నారు.

ఇల్లు కూల్చివేతపై విచారణ



పెద్దకొడప్‌గల్(జుక్కల్): మండలంలోని రామారావు తండా పరిధిలో ఇల్లు కూల్చివేత ఘటనపై గురువారం లోకాయుక్త విచారణ కమిటీ అధికారి మాలిక్ కోషి విచారణ చేపట్టారు. మూడేళ్ల క్రితం తండాలో వ్యక్తి నూతనంగా ఇల్లు నిర్మిస్తుండగా అటవీశాఖ అధికారులు తమ ఇల్లు కుల్చివేశారని లోకాయుక్త కమిటీ ఫిర్యాదు చేయగా ఇందుకు స్పందించిన అధికారులు విచారణ చేపట్టారు. నివేదికను ఉన్నతాధికారులకు సమర్పిస్తామన్నారు. కార్యక్రమంలో పిట్లం రేంజ్ ఇన్‌చార్జి ఎఫ్ఆర్‌వో సంతోష్, ఇన్‌చార్జి ఎంపీడీవో లక్ష్మీకాంత్ రెడ్డి, జీపీ కార్యదర్శి శివాజీ, బాట్ అధికారి చైతన్య తదితరులు పాల్గొన్నారు.

గంజాయికి దూరంగా ఉండాలి

బీబీపేట : గంజాయికి ప్రజలు దూరంగా ఉండాలని, డ్రగ్స్ వల్ల యువత పెడదారిన పడుతున్నారని ఎస్సై ప్రభాకర్ అన్నారు. గురువారం మండలంలోని యాడారం గ్రామంలో 'మన ఊరు మేము సైతం' ఫౌండేషన్ అధ్వర్యంలో డ్రగ్స్‌పై ప్రజలకు అవగాహన కార్యక్రమంలో నిర్వహించారు.

రెండు సెల్‌ఫోన్ల చోరీ

బాన్సువాడ : పట్టణంలోని తహసీల్ కార్యాలయం వెనకాల వలసకు వచ్చిన వ్యాపారి హరికృష్ణకు చెందిన రెండు సెల్‌ఫోన్లు చోరీ అయ్యాయని సీఐ కృష్ణ తెలిపారు. హరికృష్ణ రాత్రి భోజనం చేసి కుటుంబ సభ్యులతో కలిసి పడుకోగా, ఉదయం రెండు ఫోన్లు కనిపించక పోవడంతో పీఎస్‌లో ఫిర్యాదు చేశారన్నారు.

ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి): సెల్‌ఫోన్ పోగొట్టుకున్న బాధితుడికి ఎస్సై మహేష్ గురువారం అందించారు. ఎల్లారెడ్డికి చెందిన కృష్ణంరాజు సెల్‌ఫోన్ పోగొట్టుకోవడంతో సీఈఐఆర్ పోర్టల్ ద్వారా ట్రేస్ చేసి బాధితుడికి అందజేశారు.

ఎల్ఆర్ఎస్ స్థలాలపై సర్వే

బాన్సువాడ : బాన్సువాడ మున్సిపాలిటీ పరిధిలో ఎల్ఆర్ఎస్ స్థలాలపై గురువారం మున్సిపల్ ఇన్‌చార్జి కమిషనర్ శ్రీహరిరాజు, ఇరిగేషన్ ఏఈ గజానంద్ ఉమ్మడి సర్వే నిర్వహించారు. మున్సిపాలిటీ పరిధిలో 1,874 దరఖాస్తులు, మండలంలోని ఆయా గ్రామాల పరిధిలో 289 ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు రావడంతో సర్వే నిర్వహించారు. సర్వేలో మున్సిపల్ సిబ్బంది మల్లికార్జున్‌రెడ్డి, సతీష్ తదితరులు ఉన్నారు.

గాంధారిలో..

గాంధారి(ఎల్లారెడ్డి) : ఎల్ఆర్ఎస్ దరఖాస్తులపై క్షేత్రస్థాయిలో విచారణ చేస్తున్నట్లు ఎంపీవో సత్యనారాయణ అన్నారు. గురువారం తిమ్మాపూర్ శివారులో ఎల్ఆర్ఎస్ దరఖాస్తు ఆధారంగా క్షేత్రస్థాయిలో ప్లాట్‌ను పరిశీలించారు. మండల పరిధిలో మొత్తం 1770 ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు.

నేడు ఆయుష్ హెల్త్‌క్యాంప్

నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి) : మండలంలోని గోపాల్‌పేట జీపీ కార్యాలయంలో శుక్రవారం ఆయుష్ హెల్త్‌క్యాంప్ నిర్వహించనున్నట్లు పంచాయతీ కార్యదర్శి కిష్టయ్య తెలిపారు. జీపీలో ఉదయం 10గంటలకు హెల్త్‌క్యాంపు ప్రారంభమవుతుందని ఆయన చెప్పారు.



బాన్సువాడలో ధ్యాన్‌చంద్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మున్సిపల్ చైర్మన్ గంగాధర్



నిజాంసాగర్‌లో విద్యార్థుల పిరమిడ్ విన్యాసం



భిక్కనూరులో వన్ కే రన్‌లో పాల్గొన్న ఎస్సై సాయికుమార్

ప్రతిఒక్కరూ క్రీడాస్ఫూర్తితో మెలగాలి



రామారెడ్డి బాలికల పాఠశాలలో..

జాతీయ క్రీడాదినోత్సవాన్ని గురువారం జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. దివంగత హాకీ క్రీడాకారుడు ధ్యాన్‌చంద్ చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా క్రీడాకారులకు వివిధ రకాల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ధ్యాన్‌చంద్ స్ఫూర్తితో ఆడాలని వక్తలు పేర్కొన్నారు. – సాక్షి నెట్‌వర్క్



కామారెడ్డి పట్టణంలో హాకీ టోర్నీలో విజేతలకు షీల్డ్ అందజేస్తున్న నిర్వాహకులు



ఎల్లారెడ్డి మైనారిటీ బాలుర పాఠశాలలో..



కామారెడ్డి పట్టణంలో జెండా ఆవిష్కరణ



దోమకొండలో విజేతలకు బహుమతులు అందిస్తూ..

ఘనంగా తెలుగు భాషా దినోత్సవం



అచ్చంపేట ఉన్నత పాఠశాలలో మాట్లాడుతున్న హెచ్ఎం వెంకట్రాం రెడ్డి



లింగంపేట జూనియర్ కళాశాలలో..



ఎల్లారెడ్డి డిగ్రీ కళాశాలలో..

నిజాంసాగర్(జుక్కల్) : మండలంలోని అచ్చంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తెలుగు భాష ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం వెంకట్రాంరెడ్డి, ఉపాధ్యాయులు సంతోష్, సమత తదితరులు ఉన్నారు.

లింగంపేట(ఎల్లారెడ్డి) : తెలుగు భాష దినోత్సవాన్ని జూనియర్ కళాశాల, ప్రభుత్వ పాఠశాలల్లో గురువారం ఘనంగా నిర్వహించారు. తెలుగు భాషను రక్షించుకోవాల్సిన అవసరం మనందరిపై ఉందని ప్రిన్సిపల్ నరేందర్ అన్నారు. తెలుగు భాషలో బోధిస్తున్న అధ్యాపకులు, ఉపాధ్యాయుల సేవలను గుర్తు చేశారు. అధ్యాపకులు, విద్యార్థులున్నారు.

ఎల్లారెడ్డిలో..

ఎల్లారెడ్డి : వ్యవహారిక భాష కోసం పోరాటం చేసిన నాయకుడు గిడుగు రామ్మూర్తి అని ఎల్లారెడ్డి మోడల్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ లక్ష్మీనారాయణ అన్నారు. గురువారం మోడల్ డిగ్రీ కళాశాలలో తెలుగు భాష దినోత్సవంలో భాగంగా ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించారు. అధ్యాపకులు చంద్రకాంత్, శంకరయ్య, ప్రభాకర్ తదితరులున్నారు.

గ్రామాల్లో రుణమాఫీపై సర్వే

భిక్కనూరు : రుణమాఫీ పథకం వర్తించని రైతుల ఇళ్ల వద్దకు వ్యవసాయాధికారులు వెళ్లి గురువారం సర్వే నిర్వహించారు. మండల కేంద్రంలో వ్యవసాయాధికారిణి రాధారెడ్డి ఏఈవో వినోద్‌గౌడ్‌లు రుణమాఫీ అందని రైతుల ఇళ్ల వద్దకు వెళ్లి వివరాలు అడిగి తెలుసుకున్నారు. భిక్కనూరు మండలంలో 756 మంది రైతులకు రుణమాఫీ వర్తించలేదని వారి వివరాలు సేకరిస్తున్నామని ఏవో తెలిపారు.

నిజాంసాగర్(జుక్కల్) : మండలంలోని మాగి గ్రామంలో గురువారం మండల వ్యవసాయశాఖ అధికారి అమర్‌ప్రసాద్ రుణమాఫీ సర్వే చేశారు. రేషన్ కార్డు లేని రైతు కుటుంబం నుంచి డిక్లరేషన్ ధ్రువపత్రం సేకరించి ఆన్‌లైన్‌లో నమోదు చేశామని వ్యవసాయశాఖ అధికారి అమర్ ప్రసాద్ తెలిపారు. వ్యవసాయ విస్తీర్ణ అధికారి సాగర్ ఉన్నారు.

నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి) : నాగిరెడ్డిపేట మండలంలోని వదల్‌పర్తి, పోచారం, మాల్తుమ్మెద, గోలిలింగాల గ్రామాలలో గురువారం మండల వ్యవసాయాధికారులు పర్యటించి రుణమాఫీ జరగని రైతులకు సంబంధించిన వివరాలను సేకరించారు. మండల వ్యవసాయాధికారి హరివెంకట ప్రసాద్,



భిక్కనూరులో సర్వే చేస్తున్న అధికారులు

ఏఈవో ప్రశాంత్ గ్రామాలలో రైతుల ఆధార్‌కార్డులను, వారి ధృవీకరణపత్రాలను పరిశీలించారు.

గాంధారి(ఎల్లారెడ్డి) : పంటరుణాలు మాఫీ కానీ రైతుల వివరాలు సేకరిస్తున్నట్లు ఏవో సుప్రజ జ్యోతి తెలిపారు. గురువారం పోతంగల్ కలాన్ రైతు వేదిక భవనంలో పోతంగల్ క్లస్టర్ పరిధిలోని 120 మంది రైతులకు రుణ మాఫీ కాలేదన్నారు.

బాన్సువాడ రూరల్ : మండలంలోని బోర్లం జీపీ కార్యాలయంలో గురువారం ఏవో నదీం ఉద్దీన్ ఆధ్వర్యంలో రుణమాఫీ వర్తించని రైతుల వివరాలను యాప్‌లో నమోదు చేశారు. బోర్లం, కొయ్యగుట్ట, జక్కల్‌దాని తండా, బోర్లంక్యాంపులో పర్యటించారు.

సిద్దరామేశ్వరాలయం ఈవోపై ఫిర్యాదు

భిక్కనూరు : సమాచార హక్కు చట్టం కింద నిబంధనల ప్రకారం వివరాలు అడిగితే ఇవ్వలేమని పేర్కొన్న భిక్కనూరు సిద్ధరామేశ్వరాలయం ఈవోపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు స.హ. చట్టం పరిరక్షణ కమిటీ జిల్లా ప్రతినిధి గంగళ్ల రవీందర్ తెలిపారు. గురువారం భిక్కనూరులో మాట్లాడుతూ దేవాలయం అభివృద్ధి కోసం దాతలు ఇచ్చిన విరాళాల గురించి చరిత్ర, పనుల వివరాలు గురించి 31 ప్రశ్నలతో కూడిన దరఖాస్తును స.హ. చట్టం ప్రకారం తాను నెలరోజుల క్రితం భిక్కనూరు ఈవోకు ఇస్తే ఆయన 30రోజులు దాటినా ఇవ్వలేదన్నారు. ఎందుకు సమాచారం ఇవ్వట్లేదని ప్రశ్నిస్తే దేవాదాయ శాఖ విషయాలు బయటకు చెప్పొద్దని హైకోర్టు ఉత్తర్వులు ఉన్నాయని లిఖిత పూర్వకంగా రాసిచ్చారన్నారు. దేవాదాయశాఖ ఉపసంచాలకులు స. హ. చట్టం కింద సమాచారాన్ని ఎవ్వరికి ఇవ్వొద్దని పేర్కొన్నారన్నారు. ఉన్నతాధికారులకు ఈవోపై ఫిర్యాదు చేస్తామన్నారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు



భిక్కనూరు : మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు భిక్కనూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో వైద్యపరీక్షలను గురువారం నిర్వహించారు. వైద్యురాలు యెమిమా విద్యార్థులందరికి పరీక్షలు నిర్వహించి మందులు అందించారు. హెల్త్ సూపర్‌వైజర్లు వెంకటరమణ, సతీష్, ఏఎన్ఎం యాదమ్మ, తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులతో అప్రమత్తంగా ఉండాలి



పెద్దకొడప్‌గల్(జుక్కల్) : సీజనల్ వ్యాదులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఇన్‌చార్జి ఎంపీడీవో లక్ష్మీకాంత్ పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. గురువారం మండలంలోని కాస్లాబాద్‌లో పారిశుద్య పనులను పరిశీలించారు. జీపీ కార్యదర్శి జ్యోతి పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి కృషి చేయాలి



తాడ్వాయి(ఎల్లారెడ్డి) : కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో ఉండి పార్టీని మరింత బలోపేతం చేయడానికి కృషిచేయాలని పార్టీ మండల అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి అన్నారు. కృష్ణాజివాడిలో గురువారం కాంగ్రెస్ పార్టీ మండల స్థాయి కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ప్రభుత్వం చేపడుతున్న పథకాలపై ప్రజలకు వివరించాలన్నారు. నాయకులు షౌకత్‌అలీ, రాజయ్య, నరేందర్ ఉన్నారు.

పంటల పరిశీలన

తాడ్వాయి(ఎల్లారెడ్డి) : శివారులోని పంటలను గురువారం ఎల్లారెడ్డి వ్యవసాయ సహాయ సంచాలకురాలు ప్రసన్న లక్ష్మీ పరిశీలించారు. రైతులు పంటలకు తక్కువ మోతాదులో ఎరువులను వేయాలని లేకపోతే భూసారం దెబ్బతింటుందన్నారు. 15మంది రైతులకు సంబంధించిన పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కార్యక్రమంలో ఏఈవో శ్రావణ్‌కుమార్, రైతులు రమేశ్‌రెడ్డి, వీరయ్య ఉన్నారు.

క్లినిక్‌లలో ఆకస్మిక తనిఖీలు



రామారెడ్డిలో క్లినిక్‌ను తనిఖీ చేస్తున్న వైద్యుడు



తాడ్వాయి మండల కేంద్రంలో..



నస్రుల్లాబాద్‌లోని ఫస్ట్ ఎయిడ్ క్లినిక్‌లో విచారిస్తున్న ఎంపీడీవో సూర్యకాంత్

రామారెడ్డి : మండల ప్రభుత్వ వైద్యాధికారులు నిబంధనలకు విరుద్ధంగా పీఎంపీలు–ఆర్ఎంపీలు నిర్వహిస్తున్న క్లినిక్‌లలో రెండు రోజులుగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. వైద్యాధికారులు గురువారం రామారెడ్డి మండలంలోని పలు క్లినిక్‌లను సీజ్ చేశారు. రామారెడ్డిలోని ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ సురేష్ పోలీస్ సిబ్బందితో కలిసి రామారెడ్డిలో దత్తు నిర్వహిస్తున్న క్లినిక్‌ను తనిఖీ చేశారు. నిబంధనలకు విరుద్ధంగా హైడోస్ మందులను రాసి ఇవ్వటాన్ని గుర్తించిన వైద్య సిబ్బంది సదరు క్లినిక్‌ను సీజ్ చేశారు. మరో పేరుతో మళ్లీ రీఓపెన్ చేసి క్లినిక్ నిర్వహిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. రెడ్డిపేటలో అన్నారం ప్రభుత్వ వైద్యాధికారి మానస ప్రైవేట్ క్లినిక్‌ను మెడికల్ షాప్‌లను తనిఖీ చేశారు. నిబంధనలు ఉల్లంఘించి వైద్య సేవలు నిర్వహిస్తున్న క్లినిక్‌ను సీజ్ చేశారు. వైద్యాధికారులు క్లినిక్‌లను తనిఖీలు చేస్తుండడంతో మండలవ్యాప్తంగా క్లినిక్ ముందస్తుగానే మూసివేసి జాగ్రత్త పడ్డారు.

తాడ్వాయిలో..

తాడ్వాయి (ఎల్లారెడ్డి) : పీఎంపీ, ఆర్ఎంపీలు నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటామని మండల వైద్యాధికారిణి అంజుమన్ బేగం అన్నారు. తాడ్వాయి మండల కేంద్రంలో క్లినిక్‌లను గురువారం తనిఖీ చేశారు. ఎమర్జెన్సీ కేసులు వస్తే దగ్గరలో ఉన్న ప్రభుత్వ హాస్పిటల్‌కు తరలించాలన్నారు. పీఎంపీ, ఆర్ఎంపీలకు సంబంధించి సర్టిఫికెట్లను పరిశీలించి వారిబయోడేటా వివరాలను సేకరించారు. ఎంపీడీవో సయ్యద్ సాజీద్‌అలీ తదితరులున్నారు.

నస్రుల్లాబాద్‌లో..

నస్రుల్లాబాద్(బాన్సువాడ) : మండల కేంద్రంలో ఆర్ఎంపీ, పీఎంపీ కేంద్రాలను ఇన్‌చార్జి ఎంపీడీవో సూర్యకాంత్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రథమ చికిత్స కేంద్రాల పేరుతో వైద్యం అందించవద్దని ఆదేశించారు. జీపీ కార్యదర్శి రాజేష్, ఆరోగ్య కార్యకర్త వెంకట లక్ష్మీ,భార్గవి ఉన్నారు.

మత్తుపదార్థాల మాయలో పడొద్దు



భిక్కనూరు : డ్రగ్స్ మత్తులో పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని ఇంపాక్ట్ సర్టిఫైడ్ ట్రెయినర్ మోటివేషన్ స్పీకర్ రమేశ్ చైతన్య అన్నారు. భిక్కనూరు మండల కాచాపూర్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మాదకద్రవ్యాల నిర్మూలన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. యువత డ్రగ్స్‌కు అలవాటు పడి సంఘ విద్రోహచర్యలకు పాల్పడుతూ క్షణికావేశంలో విచక్షణ కోల్పోయి భవిష్యత్తును అంధకారం చేసుకుంటున్నారన్నారు. ఎవరైనా డ్రగ్స్ బారిన పడినట్లు పోలీసులకు సమాచారమిస్తే వారి కౌన్సెలింగ్ నిర్వహించడంతోపాటు చికిత్స చేస్తారన్నారు. పాఠశాల హెచ్ఎం రాంచంద్రం, టీచర్లు సుభాస్‌రెడ్డి, శైలజ, శేకర్ చాంగుబాయి, ప్రియా, అరవింద్ పాల్గొన్నారు.

ఫిర్యాదులు పరిష్కరించాలి



రాజంపేట : ప్రజల సౌకర్యార్థం కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి ఏర్పాటు చేసిన ఫిర్యాదుల పెట్టెలో రాజంపేట మండలానికి చెందిన సమస్యలు పరిష్కరించాలని బీజేపీ నాయకులు తహసీల్దార్ అనిల్ కుమార్‌ను కోరారు. గురువారం వారు తహసీల్దార్ ఆఫీస్‌లో ఫిర్యాదులను అందజేశారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి, మండల అధ్యక్షుడు పిట్ల శ్రీనివాస్, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి గంగారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి సంపత్ రెడ్డి తదితరులున్నారు.

బీజేపీ సభ్యత్వ నమోదు చేయాలి

బాన్సువాడ : ప్రతీ గ్రామంలో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టాలని బీజేపీ రాష్ట్ర ఓబీసీ అధికార ప్రతినిధి మక్కన్న సూచించారు. బీర్కూర్ మండల కేంద్రంలో మాట్లాడుతూ వచ్చే నెల 2న రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టే బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని సక్సెస్ చేయాలన్నారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు సాయికిరణ్, నాయకులు యోగేష్, రాజు, సాయిబాబా, బీరుగొండ, పండారి రాజు, నగేష్, శంకర్, బస్వరాజ్ తదితరులు ఉన్నారు.

మద్నూర్‌లో..

మద్నూర్(జుక్కల్) : మండలంలోని ప్రతి గ్రామంలో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించాలని పార్టీ మండల అధ్యక్షుడు తెప్పావార్



మాట్లాడుతున్న బీజేపీ అధికార ప్రతినిధి మక్కన్న

తుకారం పేర్కొన్నారు. మండల కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో గురువారం మండల పార్టీ నాయకులతో సమావేశం ఏర్పాటు ఓబీసీ జుక్కల్ అసెంబ్లీ కన్వీనర్ తుల సంతోష్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు యాదవ్‌రావ్ తదితరులున్నారు.

డీజేలకు ఎలాంటి అనుమతులు లేవు

నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి) : రానున్న గణేశ్ ఉత్సవాలతోపాటు దుర్గామాత నవరాత్రులలో డీజే ఏర్పాటుకు ఎలాంటి అనుమతులు లేవని నాగిరెడ్డిపేట ఎస్సై మల్లారెడ్డి సూచించారు. నాగిరెడ్డిపేట పోలీస్ స్టేషన్‌లో గురువారం డీజే నిర్వాహకులతో ఆయన శాంతికమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో హెడ్‌కానిస్టేబుల్ మనోహర్ తదితరులు ఉన్నారు.

ఎల్లారెడ్డిలో..

ఎల్లారెడ్డి : వినాయకుల మండపాల నిర్వాహకులు తప్పనిసరిగా పోలీసుల అనుమతి తీసుకోవాలని ఎస్సై మహేష్ అన్నారు. గురువారం ఎల్లారెడ్డి పోలీస్‌స్టేషన్‌లో గణపతి మండపాల నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. శాంతియుత వాతావరణంలో పండగలను జరుపుకోవాలని అన్నారు.

మాచారెడ్డిలో..

మాచారెడ్డి : గణేశ్ నిమజ్జనం సందర్భంగా డీజేలకు అనుమతి లేదని మాచారెడ్డి ఎస్సై అనిల్ సూచించారు. గురువారం మండలంలోని ఆయా గ్రామా



శాంతికమిటీ సమావేశంలో మాట్లాడుతున్న ఎస్సై మల్లారెడ్డి

లకు చెందిన గణేశ్ మండళ్ల సభ్యులతో మాట్లాడారు. నిబంధనలు అతిక్రమించి డీజేలను ఏర్పాటు చేస్తే సీజ్ చేస్తామని హెచ్చరించారు. సంబంధిత శాఖ అధికారుల అనుమతి తీసుకోవాలన్నారు.

డీజే నిర్వాహకుల బైండోవర్

గణేశ్ నిమజ్జనం సందర్భంగా డీజేలను ఏర్పాటు చేయొద్దని పేర్కొంటూ గురువారం మాచారెడ్డి, పాల్వంచ మండలాల డీజే ఓనర్లను తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేసినట్లు మాచారెడ్డి ఎస్సై అనిల్ తెలిపారు. డీజేలకు అనుమతి లేదని సూచించారు.

సంక్షిప్తం

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

తాడ్వాయి(ఎల్లారెడ్డి) : వైద్య సిబ్బంది సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని ఎంపీడీవో సయ్యద్ సాజీద్‌అలీ అన్నారు. గురువారం చందాపూర్‌లో ఉచిత వైద్యశిబిరానికి హాజరై మాట్లాడారు. గ్రామంలోని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, అంగన్‌వా డీ కేంద్రాల ఆవరణలో, రోడ్లకిరువైపులా చెత్తచెదారం, పిచ్చి మొక్కలను తొలగించాలన్నారు. బ్రాహ్మణపల్లి, కృష్ణాజీవాడి గ్రామాలలో పర్యటించారు.

బాగా చదివి ఉన్నతస్థాయికి చేరాలి

నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి) : ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులు చక్కగా చదువుకొనిఉన్నతస్థాయికి చేరుకోవాలని గోర్తి ఈశ్వర ట్రస్ట్ సభ్యుడు పాటుకూరి తిరుపతిరెడ్డి సూచించారు. నాగిరెడ్డిపేట మండలకేంద్రం గోపాల్‌పేట హైస్కూల్‌లో గతేడాది పదోతరగతి పరీక్షల్లో పాఠశాల టాపర్‌గా నిలిచిన ఉదయ్‌కిరణ్‌కు ట్రస్ట్ తరుపున రూ. 10 వేల చెక్కును అందజేశారు. 10 జీపీఏ సాధించిన విద్యార్థులకు రూ.25వేలు ఇస్తామన్నారు. టీచర్లు నాజర్, రాజశేఖర్ చౌదరి, పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాస్, కవిత తదితరులున్నారు.

90 శాతం పంట రుణాల రెన్యూవల్ పూర్తి

పెద్దకొడప్‌గల్(జుక్కల్) : మండల కేంద్రంలోని కెనరా బ్యాంక్‌లో 90 శాతం పంట రుణాలు రెన్యువల్ పూర్తయినట్లు బ్యాంక్ మేనేజర్ గోపాల్ తెలిపారు. గురువారం మండల వ్యవసాయ అధికారి కిషన్ కెనరా బ్యాంక్ మేనేజర్ గోపాల్‌తో కలిసి రుణాల మాఫీ రెన్యువల్‌పై సమీక్ష నిర్వహించారు.

ఎన్‌జీవోల నుంచి దరఖాస్తుల ఆహ్వానం

కామారెడ్డి అర్బన్ : దీనదయాళ్ వికలాంగ పునరావాస పథకం, సమీకృత వృద్ధుల సంక్షేమ పథకం నుంచి ఎన్‌జీవోలకు (ప్రభుత్వేతర సంస్థలు) సాయం మంజూరు చేయడానికి సెప్టెంబర్ 16వ తేదీ వరకు దరఖాస్తులు కోరుతున్నట్లు జిల్లా సంక్షేమాధికారి ఒక ప్రకటనలో తెలిపారు. వృద్ధుల ఆశ్రమాలు, ఎన్‌జీవోలు దరఖాస్తులను కలెక్టరేట్‌లోని 31వ నంబర్ గదిలో ఇవ్వాలని సంక్షేమాధికారి సూచించారు.

ఎస్సైకి సన్మానం

రాజంపేట : రాజంపేట మండలానికి నూతనంగా వచ్చిన ఎస్సై పుష్పరాజ్‌ను శ్రీ సాయి ట్రస్టు అధ్యక్షుడు చిన్న సిద్ధిరాములు గురువారం శాలువాతో సత్కరించారు. ఎస్సై చేతుల మీదుగా కమ్యూనిటీ మెడిటేషన్ వాలంటరీ సర్టిఫికెట్ అందుకున్నారు.

విద్యార్థులకు ప్లేట్ల పంపిణీ

ఎల్లారెడ్డి : ఎల్లారెడ్డి మండలంలోని అడివిలింగాల జడ్పీ పాఠశాలలోని విద్యార్థులకు ప్రముఖ వ్యాపారవేత్త కంచర్ల బాలకిషన్ గురువారం భోజనం ప్లేట్లను పంపిణీ చేశారు. కంచర్ల సరోజన–వెంకట్‌రాములు జ్ఞాపకార్థం ఆయన పాఠశాలలోని 63 మంది విద్యార్థులకు భోజనం ప్లేట్లు అందజేశారు. ప్రిన్సిపల్ శివనారాయణ, విజయ్‌కుమార్ ఉన్నారు.

దోమల నివారణకు మందు పిచికారి



కామారెడ్డి టౌన్ : పట్టణంలోని 47వ వార్డులో దోమల నివారణ కోసం గురువారం దోమల మందు పిచికారి చేపట్టినట్లు వార్డు కౌన్సిలర్లు గెరికంటి స్వప్న తెలిపారు. ప్రస్తుతం సిజనల్ వ్యాధులు డెంగీ, విషజ్వరాలు ప్రబలుతున్నాయని వార్డు ప్రజలు తమ ఇండ్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు.